

సాహితీ సురభి

సంపాదకుడు:
డా॥ బూసి వెంకటస్వామి

Scanned with CamScanner

42. [illegible] పరిచయం 272-276
- ధర్మ సుష్మ

43. తెలుగు క్రైస్తవ జానపద కథాగేయాలు 277-289
- డా॥ మార్క్ పొలోనియస్,

44. వరంగల్ జిల్లా లంబాడీల మౌఖిక సాహిత్యం - పండుగలు 290-294
- శ్రీమతి అజ్మీర కవిత

45. తెలుగు - కన్నడ జానపద గేయాలు 295-299
- కొంకా మల్లికార్జున,

46. జానపదం - జానపద సాహిత్యం........................ 300-303
- డా॥ అక్కెనపల్లి వెంకట్‌రామ్ రెడ్డి

47. భీమవరం మండల గ్రామీణ దేవతలు శ్రీగోగులమ్మ తల్లి ఊరేగింపులు, ఆచార సంప్రదాయాలు 304-307
- యం. అనూరాధ

48. జానపద కథల్లో గిరిజనుల అమాయకత్వ చిత్రణ "ఇప్పపూలు" మౌఖిక కథ....... 308-310
- అడప కేదారి

49. గోదావరి తీరంలో - జాలువారే జాలరి పాటలు 311-319
- డాక్టర్ తరపట్ల సత్యనారాయణ

50. తెలంగాణా వాగ్గేయకారుడు - గోరటి వెంకన్న.................. 320-324
- డా॥ ఎ. సిల్మానాయక్

51. ఆధునికాంధ్ర నాటకాలు - లౌకిక విలువలు 325-329
- వి. పూర్ణ చంద్రశేఖరరావు

52. శిల్పి ప్రజ్ఞను ప్రశంసించిన కవి గుర్రం జాషువా 330-333
- పెనుమాక రాజశేఖర్

53. హిందీ సాహిత్య భక్త శ్రేష్ఠ సూరదాసు 334-339
- వెలగపూడి బేబి రాణి

54. జాంబ పురాణం - సామాజిక, సాంస్కృతిక అధ్యయనం.......... 340-344
- మర్రి ప్రేమజ్యోతి

55. నల్లగొండ జిల్లా చరిత్ర - పర్యాటక ప్రదేశాలు 345-352
- మర్రి మెగోమి

Scanned with CamScanner

ISBN No. 978-81-929374-6-5

ఆధునికాంధ్ర నాటకాలు - లౌకిక విలువలు

- వి. పూర్ణ చంద్రశేఖరరావు
పరిశోధక విద్యార్థి
శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం
చరవాణి : 9849652183

ఉపోద్ఘాతం :

సాహిత్య ప్రక్రియల్లో శ్రేష్టమైంది నాటకం. లలితకళల సమాహార రూపమే నాటకం. సర్వజనామోదయోగ్యమై తన ప్రత్యేకతను నిలబెట్టుకొంటూ వచ్చింది నాటకం. కావ్యం కథా ప్రధానంగా ఉండగా, నాటకం సంభాషణా ప్రాముఖ్యంతో పాత్ర గతమైన మాటలతో నడుస్తుంది. నాటకం రంగస్థలంపై ఆయా పాత్రల ద్వారా దర్శనీయమై, శ్రవణీయమై అత్యంతానందాపాదియై, సర్వజన సందోహ సంతృప్తికి ప్రధానమైంది. తెలుగు నాటక సాహిత్యంలో అనేక పోకడలు వెలిశాయి. ఆంగ్ల వాఙ్మయం ఓపక్కా జాతీయోద్యమావశ్యకత మరొక పక్కా ప్రజలను ప్రభావితం చేస్తుండగా, తదుపరి రచనలు రాసాగాయి. సాంఘీక జీవన స్థితిగతులను ప్రతిబింబించే నాటకాలు వచ్చాయి. ఈ విధంగా తెలుగు నాటక సాహిత్యం తెలుగు సమాజంలో సమున్నత స్థానం ఆక్రమించుకొన్నదంటే అతిశయోక్తి లేదు. అట్లే లౌకిక దృక్పథం గల నాటకాలు, నాటికలు వెలిశాయి.

ఇందులో ముఖ్యంగా జాషువ గారి 'వీరాబాయి', ఆచార్య ఆత్రేయ గారి 'ఈనాడు', జలదండు సుధాకర్ గారి 'గోపురం', జె.యస్. రాజశేఖర్ గారి 'అభినవ వేమ', శిష్టా చంద్రశేఖర్‌గారి 'చిచ్చు', 'గుండెచప్పుడు' మొదలైనవి లౌకిక దృక్పథానికి ప్రతీకలు. వీటి గురించి సంక్షిప్తంగా తెలియచేయటమే ప్రస్తుత వ్యాసోద్దేశము.

1. వీరాబాయి నాటకం (జాషువ) :

1926లో జాషువ వీరాబాయి నాటకాన్ని రచించారు. హిందు-ముస్లిం మైత్రి ఆవశ్యకతను చాటే ఈ చారిత్రక నాటకాన్ని రచించినట్లు జాషువ చెప్పాడు.

మేవాడ రాజ్య సింహాసనాధీశుడు ఉదయ సింహుడు. అతని భార్య వీరాబాయి. అక్బరు చక్రవర్తి మేవాడను జయించడానికి యుద్ధ సన్నాహాలు చేస్తున్నాడని తెలిసి ఉదయ సింహుడు భయకంపితుడవుతాడు. భర్తను భయపడవద్దని రాజపుత్రులకు రణరంగమంటే భయం ఉండరాదని ధైర్య వచనాలు చెబుతుంది వీరాబాయి. అక్బరు తన పరమత సహనాన్ని ప్రదర్శిస్తూ జయపురాధీశ్వర పుత్రిక మధురాదేవిని

CS Scanned with CamScanner

ISBN No. 978-81-929374-6-5

వివాహమాడతాడు. ఈ విధంగా హిందూ-ముస్లిముల సమైక్యతకు బాట వేస్తాడు. అక్బరు తన బంధువైన మహమ్మదుఖాను హిందూ స్త్రీల పై అత్యాచారాలు చేస్తున్నాడని తెలుసుకొని కఠినంగా శిక్షిస్తాడు.

ఆ యుద్ధ రంగంలో ఉదయసింహుడు మరణిస్తాడు. చివరకు తన భర్త, పుత్రుడు మరణించారని తెలుసుకొని తాను కూడా ఆత్మహత్య చేసుకుంటుంది వీరాబాయి. ఈ నాటకంలో ప్రధానాంశం వీరాబాయి ధీరత్వమైనప్పటికీ అంతర్గతంగా హిందూ-ముస్లింల సమైక్యతా భావం కనిపిస్తుంది. ఇది సంక్షిప్తంగా వీరాబాయి నాటకేతి వృత్తం.

హిందూ ముస్లిముల మైత్రి :

మతం అనేది మానవతను హతమార్చే చితికాకూడదని, మానవ మనుగడకు ఉపకరించేదే మతమని, అన్ని మతాల సారమిదేనని, దేవుడు సర్వాంతర్యామి కనుక ప్రకృతిలో, ప్రతి మనిషి హృదయంలో నివసిస్తాడనే సర్వమత సమతాభావాన్ని చాటిన కవి జాషువ.

మతం కారణంగా సాటి మనుషులకు దూరమవుతున్న ప్రజల హృదయాలలో మానవత్వం అణగారి పోయిందని బాధపడుతున్న కవి వీలున్నంత వరకు హిందూ మహ్మదీయ మైత్రిని నాటకంలో ప్రవేశపెట్టి తన లౌకిక దృక్పథాన్ని ప్రకటించాడు జాషువ.

2. ఈనాడు (ఆచార్య ఆత్రేయ) :

ఆధునిక తెలుగు నాటకానికి దిశా నిర్దేశం చేసిన ఆచార్య ఆత్రేయ విశ్వశాంతి, కప్పలు, యన్.జి.ఓ., భయం, పరివర్తన, గౌతమబుద్ధ, అశోక సమ్రాట్, ఈనాటు వంటి నాటకాలను మరియు ఎవరు దొంగ, ఒక రూపాయి, ఓటెవరికి, అంతర్యుద్ధం, చస్తేనేం, చావకూడదు, ప్రగతి, త్రిశూలం వంటి అనేక నాటికలను రచించారు. ఇతివృత్త స్వీకారంలోనూ, పాత్ర చిత్రణ, నాటకీయత, శైలిలోనూ తలమానికంగా నిలిచే నాటకం 'ఈనాడు'. మత విద్వేషాల మారణ హోమాలను అత్యద్భుతంగా చిత్రించిన ఈనాడు నాటకం తెలుగు నాటక రంగంలో సంచలనాలకు చిరునామాగా నిలచింది.

ఒక ఇంట్లో ఇరుగుపొరుగున ఉంటున్న పురుషోత్తం, అక్బరు కుటుంబాలు ఆగష్టు 15న జాతీయ పండుగను జరిపాయి. పురుషోత్తం, అక్బరుల మతాలు వేరైనా చిన్ననాటి నుండి మిత్రులు. వారి కుమారులైన రామ్, రహీమ్ ఇద్దరికీ నసీం అక్కవంటిది. అన్యోన్యంగా పెనవేసుకొనిపోయిన ఆ కుటుంబాల మధ్య ఇద్దరికీ అప్పునివలే నటించే నడమంత్రపు డాక్టర్ అనుమానాలు సృష్టిస్తాడు. ఒకే ఇంట్లో రెండు భాగాల మధ్య ఉన్న తలుపు బంధించబడుతుంది. అక్బరు ఒక హిందూ పిల్ల తల్లికి తన ఇంట్లో ఆశ్రయమిస్తాడు.

Scanned with CamScanner

ISBN No. 978-81-929374-6-5

వారికి చెబుతాడు. మీరిద్దరూ విడివిడిగా ఈ శిధిలాల్లోంచి బయటపడలేరు కాబట్టి, కలసి మీ శక్తినంతా ఉపయోగించి ఆ శకలాన్ని తొలగించమని చెపుతాడు. అల్లాబక్ష్, రఘురాం ఇద్దరూ కలసి ఆ శకలాల్ని పక్కకి తొలగించి బయటపడతారు. హిందువులూ, ముస్లింములూ ఈ దేశంలో ఉండిపోవటానికి నిశ్చయించుకున్నప్పుడు అనుక్షణం కలహించుకోవటం కంటే సర్దుబాటు చేసుకుంటూ, చిన్న చిన్న విషయాలలో ఇచ్చిపుచ్చుకుంటూ సహజీవనం సాగించమని తీర్పునిస్తాడు. ఇది లౌకిక విలువలకు నిలువుటద్దము.

ఉపసంహారం :

తెలుగు సాహిత్యంలో ఇలాంటి ఎన్నో నాటకాలు లౌకికతను ప్రదర్శిస్తున్నాయి. ఆనాటి సమాజంలో హిందూ–ముస్లింల మధ్య వివాదాలను ఆధారంగా చేసుకొని వారి మధ్య సఖ్యతను, సహకారాలను కలిగించే విధంగా రచయితలు ఇలాంటి రచనలు చేశారు. వీటిని లౌకికవాదానికి చక్కని ప్రతిబింబాలుగా చెప్పవచ్చు.

Scanned with CamScanner